
# అత్యుత్తమ కథకుడైన యేసు

## యేసు చెప్పిన కథలను నేర్చుకొని వాటిని ఇతరులకు చెప్పడానికి పిల్లలకు సహాయపడండి.

**ప్రార్థన :** "ప్రభువా, క్షమించలేక పోయిన దాసున్ని గూర్చి యేసు చెప్పిన కథ ద్వారా ఇతరులను క్షమించడమంటే ఏమిటో పిల్లలు నేర్చుకోవడానికి సహాయపడండి"



పిల్లల కొరకు సిద్ధం చేసిన క్రింది అభ్యాస క్రియల నుండి దేనినైనా ఎన్నుకోండి.

ఇక్కడివ్వబడిన పటాన్ని పిల్లలు తిరిగి గీసేలా చూడండి.

ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి లేదా టీచర్ మత్తయి 18:21–34లో వ్రాయబడిన క్షమించలేని దాసుని కథను చెప్పాలి. లేదా చదవాలి! మనకు కీడు చేసిన వారిని మనం ఎప్పుడూ క్షమించాలని వివరించడానికి యేసు ఒక కథను ఎలా వాడుకొన్నాడో అది మనకు వివరిస్తుంది.

కథ చెప్పిన తర్వాత క్రింది ప్రశ్నలడగండి. *(ప్రతి ప్రశ్న తర్వాత జవాబు సూచించబడింది.)*

- ఇతరులను క్షమించడం మనమెప్పుడు మానేయవచ్చు? *(ఎప్పుడూ క్షమిస్తూనే ఉండాలి. 21వ)*
- తనకివ్వవల్సిన అప్పును తిరిగి చెల్లించలేని సేవకున్ని యజమాని ఏం చేశాడు? *(27వ)*
- అదే సేవకుడు తనకు బాకీ ఉన్నమరొక సేవకున్ని ఏం చేశాడు? *(30వ)*
- దానికి యజమాని ఏ విధంగా స్పందించాడు? *(34వ)*
- మనకు కీడుచేసే వారిపట్ల మనమేవిధంగా ప్రవర్తిచాలని మన పరలోకపు తండ్రి కోరుతున్నాడు? *(35వ)*

క్షమించలేని సేవకుని కథలోని ముఖ్యమైన భాగాలను **నాటికగా ప్రదర్శించండి**. ఆరాధన యొక్క ముఖ్య నాయకున్ని సంప్రదించి, పిల్లలు నాటిక ప్రదర్శించడానికి ఏర్పాట్లు చేయండి. నాటికను సిద్ధపర్చడానికి పిల్లలతో కలిసి మీ సమయం గడపండి. కథలోని అన్ని విషయాలు ప్రదర్శించనవసరంలేదు. చిన్న పిల్లలు సిద్ధపడడానికి పెద్ద పిల్లలు సహాయపడాలి.

- పెద్ద పిల్లలు లేదా పెద్దవారు కథకుడు, యజమాని మరియు క్షమించలేని సేవకుని పాత్రలు ధరించాలి.
- చిన్న పిల్లలు పేతురు, స్నేహితులు, జైలు అధికారి మరియు రెండవ సేవకుని పాత్రలు ధరించాలి.

**కథకుడు :** కథలోని మొదటి భాగం చెప్పాలి. (21–27 వ) ఆ తర్వాత "పేతురు యేసును ఏం అడుగుతున్నాడో వినండి అనాలి.

**పేతురు :** ప్రభువా నేను నా సోదరున్ని ఎన్ని మార్లు క్షమించాలి?

**కథకుడు :** ఒక యజమాని మరియు అతని సేవకుని కథను చెప్పడం ద్వారా యేసు అతని ప్రశ్నకు జవాబిచ్చాడు. సేవకుడు యజమానికి చాలా డబ్బు బాకీ పడ్డాడు. యజమాని ఏమంటున్నాడో వినండి.

**యజమాని :** ఇది నీవు వ్రాసి ఇచ్చిన అప్పు పత్రం. నీవు నాకు చాలా పెద్ద మొత్తం బాకీ పడ్డావని ఇది తెలియజేస్తుంది. నా బాకీ వెంటనే తీర్చేయి. లేకపోతే నిన్ను నీ కుటుంబాన్ని నేను బానిసలుగా అమ్మేస్తాను.

**సేవకుడు :** మోకాళ్ళాని దీనస్వరంతో "అయ్యా నాపై దయచూపు కొంత సమయమివ్వు తప్పక తీర్చేస్తాను.

**యజమాని :** కాగితం చింపేసి సరే నేను నిన్ను క్షమిస్తున్నాను నీవు నాకేమి చెల్లించాల్సిన అవసరం లేదు.

**కథకుడు :** కథలోని రెండవ భాగం చెప్పాలి. 28–35వ. ఆ తర్వాత కృతజ్ఞతలేని ఆ సేవకుడు ఏం చేశాడో చూడండి అనాలి.

**కృతజ్ఞతలేని సేవకుడు :** యజమాని వద్ద నుండి మరొక సేవకుని వద్దకు వెళ్ళి అతన్ని కుదుపుతూ నీవు నాకివ్వాల్సింది వెంటనే ఇవ్వు.

**రెండవ సేవకుడు :** మోకాళ్ళాని అయ్యా నా మీద దయచూపించు కొంత సమయమివ్వు నేను బాకీ మొత్తం తీర్చేస్తాను.

**కృతజ్ఞతలేని సేవకుడు :** లేదు నేనేమాత్రం సమయమివ్వను అధికారులారా వీడిని బంధించి తీసుకెళ్ళండి.

**జైలు అధికారులు :** రెండవ సేవకున్ని ఈడ్చుకొని వెళ్తూ "నీవు నీ బాకీ పూర్తిగా చెల్లించే దాక జైలులో ఉండాలి పద".

**స్నేహితులు :** (యజమాని వద్దకు వెళ్ళి) అయ్యా నీవు క్షమించి బాకీ అడగకుండా వదిలేసిన సేవకుడు ఇతరులను క్షమించడంలేదు తనకు చిన్న మొత్తం బాకీ ఉన్న ఒక వ్యక్తిని జైలులో పెట్టించాడు.

**యజమాని :** (కృతజ్ఞతలేని దాసునితో) ఏ మాత్రం కృతజ్ఞతలేనిదాసుడా ఇటు రా!

**కృతజ్ఞతలేని దాసుడు :** పరుగెత్తుకొంటూ యజమాని దగ్గరకు వచ్చి "దయగల గొప్ప రాజా, ఆజ్ఞాపించండి నేను మీ సేవచేయడానికి సిద్ధంగా ఉన్నాను.


**యజమాని :** (కోపంగా) నేను నిన్ను క్షమించినట్టుగా నీవు నీ తోటివాన్ని ఎందుకు క్షమించలేదు? అధికారులారా వీడిని బంధించి జైలులో వేయండి.

**అధికారులు :** కృతజ్ఞతలేని దాసున్ని ఈడ్చుకొనిపోతూ నీవు నీ బాకీ చెల్లించే దాక జైలులో ఉండాలి.

**కథకుడు లేదా ఒక పెద్ద అబ్బాయి/అమ్మాయి :** నాటిక ప్రదర్శనలో సహాయపడిన వారందరికి కృతజ్ఞతలు తెలుపాలి.

ఒకవేళ పిల్లలు ఈ నాటికను పెద్దల కొరకు ప్రదర్శించినట్టయితే పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన ప్రశ్నలను కూడ వారు పెద్దవారి నడగవచ్చు.

దేవుని రాజ్యం గూర్చి ప్రజలకు బోధించడానికి యేసు ఉపయోగించిన ఇతర కథలేమిటో చెప్పమని పిల్లల నడగండి. పిల్లలు ఉదాహరణలు చెప్పేలా చూడండి.



ఒక రాజు ధరించే కిరీటం చిత్రించండి. పిల్లలు దాన్ని చూస్తూ పటంగీసి ఆరాధన సమయంలో పెద్దలకు దాన్ని చూపించాలి లేదా ఇంటివద్ద పెద్దలకు చూపించాలి.

- రాజకిరీటం యేసు చెప్పిన కథను సూచిస్తుందని పిల్లలు వివరించాలి.
- దేవుడు మనకు ఆత్మీయ రాజు. మనమాయనకు సమస్తం ఋణపడి ఉన్నాం.
- కొన్నిసార్లు మనం ఆయనను ఆరాధించవల్సినంతగా ఆరాధించము కాని ఆయన మనలను క్షమిస్తాడు.
- మన ప్రభువైన యేసు మనలను క్షమించినట్టుగా మనం కూడ ఇతరులను క్షమించాలి.

కొలస్సి 3:16 కంఠస్థం చేయండి.

**కవిత :** కీర్తన 45:1, 2, 4 వచనాలను ఒక్కొక్కరు ఒక్కొక్క వచనం చొప్పున ముగ్గురు పిల్లలు కంఠతా చెప్పాలి.

నమ్మకమైన సేవకులను గూర్చి యేసు చెప్పిన కథ ఆధారంగా పెద్ద పిల్లలు కవితలు, పాటలు లేదా నాటికలు వ్రాయాలి ఈ పని వారంలో ఎప్పుడైనా చేయవచ్చు.

**ప్రార్థన :** "ప్రియమైన ప్రభువా, రాజా, మాకున్నదంతా నీవిచ్చిన ఆశీర్వాదమే నీవు మా అందరి పాపాలు క్షమించి సమస్త దుష్టత్వం నుండి విడిపించావు. కొన్ని సార్లు మేమీ విషయం మర్చిపోయి ఇతరులను క్షమించడంలో విఫలమౌతాం. నీవు క్షమించినట్టుగా మేము కూడా క్షమించడానికి సహాయంచేయి."

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net